రాగం :

తాళం :

రచన : డా॥ చిల్లర భవానీదేవి

సంగీతం :

గానం :

# 74. మన మనుగడ మూలం అమ్మ

ప॥ మన మనుగడ మూలం అమ్మ - ఇల నడిచే దైవం అమ్మ

ఈ లోకం సుందర సదనం - అమ్మంటే ఆరని దీపం ॥మన॥

చ॥1 అమ్మ కలలు కోరికలు - అందించే శుభ కామన

అమ్మ ప్రేమ భావనలు - మధురమైన దీవెన ॥మన॥

చ॥2 బ్రతుకు నావ చుక్కానిగా - పసివాళ్ళకి పందిరిగా

మహి నిండా వెన్నెలలు - ప్రసరించే కరుణామయి ॥మన॥

చ॥3 నడిపించే వేగుచుక్క - నిలిచిపోవు తారక

మదినిండా అమ్మ తలపు - వెలుగు పూల డోలిక ॥మన॥